www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 10 జూన్ 2023

5

తూర్పుగోదావరి

నర్సరీలను సందర్శించిన మహారాష్ట్ర ఎంపీ

పల్ల వెంకన్న నర్సరీలో ఎంపీ మనోజ్

ప్రజాశక్తి-కడియం

ముంబై నార్త్ ఈస్ట్ పార్లమెంటు సభ్యులు మనోజ్ కోటక్‌జి కడియంలో శుక్రవారం ధనలక్ష్మి, మాణిక్యాంబ, పల్ల వెంకన్న నర్సరీలను సందర్శించారు. ఆయా నర్సరీల అధినేతలు బొర్రు సుబ్రహ్మణ్యం, కొటికలపూడి సత్యనారాయణ, పల్ల సుబ్రమణ్యం, పల్ల సత్తిబాబు, పల్ల వెంకటేష్‌లు కోటక్‌జీని ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ నర్సరీల ప్రాంత అభివృద్ధి కొరకు ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మాలతీ దేవి, పెనుమాక శేషగిరి, పాఠంశెట్టి సూరిబాబు, పలువురు నర్సరీ రైతులు పాల్గొన్నారు.

అమ్మఒడి.. తల్లిదండ్రుల్లో అలజడి..

- 28న ఖాతాల్లో నగదు జమ
- అర్హుల జాబితాపై నెలకొన్న ఉత్కంఠ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో అమ్మఒడి పథకం కోసం తల్లిదండ్రుల్లో అలజడి నెలకొంది. ఈ పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28న బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసేందుకు కేబినెట్ ఆమోదం లభించిన విషయం విదితమే. తొలి ఏడాది రూ.15000, రెండో ఏడాది రూ.14000 చెల్లించిన విషయం విదితమే. గత ఏడాది మరో రూ.1000 తగ్గించి రూ.13,000 జమ చేసింది. ఈ ఏడాది ఎంత జమచేయనున్నారో తెలియాల్సి ఉంది. ప్రతి విద్యార్థికీ అమ్మఒడి అందజేస్తామని ఎన్నికల ముందు వైఎస్.జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒకరు మాత్రమే అని పరిమితం చేశారు. ఆ తర్వాత క్రమ క్రమంగా నిబంధనలు అమలు చేస్తూ అర్హులను అనర్హులుగా ఈ పథకానికి దూరం చేస్తున్నారు. హాజరు శాతంతో పాటు ఆంక్షల మధ్య అమ్మఒడి ఎందరికి వస్తుందోననే సందేహాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం జాబితాలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రకటనతో ఉత్కంఠ నెలకొంది.

గుదిబండలా నిబంధనలు

నూతనంగా ఏర్పడిన తూర్పు గోదావరి జిల్లాలో గతేడాది 1,55,947 మంది అమ్మఒడికి అర్హులుగా అధికారులు జాబితా తయారు చేశారు. విద్యా సంవత్సరంలో హాజరు నమోదు, బ్యాంకు అకౌంట్ అనుసంధానం వంటి అంశాలను తప్పనిసరి చేశారు. గతంలో బ్యాంకు ఐఎఫ్ఎస్‌సి కోడ్ మేరకు డబ్బును జమ చేసేవారు. గతేడాది నుంచి ఎన్‌పిసిఐకి కనెక్ట్ చేస్తేనే జమ అవుతుంది. తల్లిదండ్రులకు ఎక్కువగా జీరో అకౌంట్, డ్వాక్రా, ఇతరత్రా అకౌంట్లు ఉన్నాయి. ఎక్కువ మంది మహిళలకు రెండు లేక మూడు అకౌంట్లు ఉండడంతో దేనికి ఆధార్, మొబైల్ నంబర్ అనుసంధానంలో ఉందన్న విషయం చెప్పలేదు. ఏ అకౌంట్‌కు ఎన్‌సిపిఐకి కనెక్టివిటీ ఉందో తెలియక బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అమ్మఒడి 4వ సంవత్సరం జిల్లాలో ఎంతమంది ఖాతాలో జమ కానుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు తల్లిదండ్రులు సచివాలయాలను సంప్రదిస్తున్నారు.

8 అంశాలతో లబ్ధిదారుల ఎంపిక

అమ్మఒడి అర్హతకు ప్రభుత్వం విధించిన ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశంతో పాటు మరో 8 గ్రీవెన్స్ అంశాలు పరిశీలించనున్నారు. 75 శాతం హాజరు, 300 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు, కారు లేదా జీపు, పొలం పరిమితి, గ్రామీణ ప్రజల కుటుంబ ఆదాయం నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు, మున్సిపాల్టీ పరిధిలో వెయ్యి చదరపు అడుగులకు మించి స్థలం ఉండకూడదనే నిబంధనలు ఉన్నాయి. విద్యార్థి, తల్లి ఆధార్, జగనన్న విద్యాదీవెన పొందుతున్నారా, మ్యాపింగ్ నమోదు అయిందా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు (ఎన్‌పిసిఐ) లింకప్ ఉండాలన్న నియమం కూడా ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ అంశాలతో పాటు మరికొన్ని నిబంధనలు గుదిబండలా మారాయి. అమ్మఒడి లబ్ధిదారుల జాబితా తయారీపై ఎప్పటికప్పుడు కసరత్తు తప్పడం లేదు. గతంలో పాఠశాలకు లాగిన్ ఇచ్చిన ప్రభుత్వం సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్ల లాగిన్‌లకు పంపించి విద్యార్థుల సమాచారాన్ని సరిచేయిస్తోంది.

నేటి నుంచి వెరిఫికేషన్

జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి జాబితాలు వచ్చాయి. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలకు జాబితాలను పంపించనున్నాము. దీంతో నేటి నుంచి అమ్మఒడి అర్హుల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వెరిఫికేషన్ జరుగుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలలు మారినప్పటికీ ఆందోళన చెందాల్సిన పనిలేదు. ప్రతి క్లయింట్‌కు ఐడి ఉంటుంది. అర్హులందరికీ అమ్మఒడి అందించేలా చర్యలు తీసుకుంటున్నాము.

- ఎస్.అబ్రహాం, విద్యాశాఖాధికారి, తూర్పు గోదావరి జిల్లా.

ఆర్థిక సాధికారత దిశగా అడుగులు

జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, బ్యాంకర్ల తదితరులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా ఆర్థిక సాధికారతదిశగా అడుగులు వేయడం జరుగుతోందని, ఆ దిశలో బ్యాంకర్స్ కూడా సానుకూలంగా స్పందించి అదనపు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియజేశారు. శుక్రవారం బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లా కు చెందిన 2023-24 వార్షిక ప్రణాళిక లో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించ డానికి బ్యాంకర్లు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ డివిజన్ ప్రాంతీయ అధికారి ఎ.హరిబాబు, నాబార్డ్ మేనేజర్ వైఎస్.స్వామి నాయుడు, ఆర్బీఐ ప్రాంతీయ అధికారి ఎ.నాగ ప్రవీణ్, ఎల్‌డిఎం డిబి.ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు ఎస్.సుభాషిణి, డిఐఒ బి. వ వెంకటేశ్వర రావు, ఇతర అధికారులు, బ్యాంకర్లు హాజరయ్యారు.

అర్జీల పురోగతిపై సమీక్ష

కొవ్వూరులో సిఎం తీసుకున్న అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్షించి నట్లు జిల్లా కలెక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ మే 24 న కొవ్వూరు పర్యటనలో స్వీకరించిన జిల్లాకు చెందిన 18 అర్జీలను పరిశీలించి , ఆమేరకు అర్జీలు 24 గంటలు కాకముందే పరిష్కారం చూపామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, డిప్యూటీ డిఎంఎల్‌ఎం హెచ్ఒ డాక్టర్ పి.మనోజ్, ఆరోగ్య శ్రీ సమన్వయ కర్త డాక్టర్ పి.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రాజా తదితరులు

ప్రజాశక్తి-రాజానగరం

జాబ్ మేళా ద్వారా ఉద్యోగం పొందిన యువత నైపుణ్యాలను, ఉద్యోగ అనుభవాలను పెంపొందించుకోవాలని ఎంఎల్ఎ జక్కంపూడి రాజా అన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఇదే జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నన్నయ్య విశ్వవిద్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. దీనిపై జిల్లాలో ఉన్న నిరుద్యోగులు ఉదయం 9 గంటలకు వచ్చారు. అర్హత ఉన్న అభ్యర్థుల కోసం కంపెనీ ప్రతినిధులు ఉదయం వచ్చారు. అయితే మధ్యాహ్నం 12.30గంటలకు ఎంఎల్ఎ జక్కంపూడి రాజా వచ్చి నేరుగా ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు కార్యాలయంకి వెళ్లి అక్కడ మర్యాదలు స్వీకరించిన అరగంట తర్వాత వరకు జాబ్ మేళాకు హాజరైనారు. సుమారుగా ఒంటిగంటకు జాబ్ మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, వీసీ ఆచార్య కె.పద్మరాజు, ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా అధికారి కొండలరావు హాజరై జ్యోతిప్రజ్వల చేసి ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ రాజాఆ మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. సభ కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత జాబ్ మేళా జరిపారు. సుమారు మధ్యాహ్నం 2 గంటలకు జాబ్ మేళా జరపడంతో కొందరు నిరుద్యోగులు ఇళ్ళకు తిరిగి వెళ్ళి పోయారు. కొందరు తప్పక వేచి ఉండవలసిన వచ్చింది. దీనిలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్.బి.జగన్మోహనరెడ్డి, రాజానగరం జెడ్‌పిటిసి సభ్యుడు వాసంశెట్టి పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-కడియం

కడియం శాఖా గ్రంథాలయం నందు శుక్రవారం చదవడం మాకిష్టం లో భాగంగా వేసవి విజ్ఞాన శిబిరం 33వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశ, వైద్య సిబ్బంది విద్యా ర్థులకు పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. తదుపరి క్విజ్ పోటీ నిర్వహించి విజేతల కు బహుమతులు అందజేశారు.

మోర్తలో చలివేంద్రం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ఎండ వేడిమి కారణ ంగా తన వంతు సహాయంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీకష్ణ ప్రభ వాటర్ ప్లాంట్ అధినేత కంటిపూడి నరేంద్ర ఆధ్వర్యంలో మోర్తలో చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. కారింకి చంద్రయ్య, జొన్న గణపతి, కారింకి వెంకటేశ్వ రరావు, గుడాల లోకేష్‌లు మజ్జిగ అందించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి-గోపాలపురం

కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు కావలసినవారు పొందవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రాజా రావు సూచించారు. శుక్రవారం ఎఒ విలేక రులతో మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు పరిధిలోని కౌలు రైతులందరినీ కౌలు కార్డులు తీసుకోవలసిందిగా తెలిపారు. కౌలు కార్డు నమోదుకు కావలిసినవి రైతు పాసుబుక్ జిరాక్స్, ఆన్లైన్ వన్ బి ఫారం, కౌలు రైతు యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ లు రైతు ఫొటో 1, కౌలు అప్లికేషన్ పై రైతు సంతకం, ఫోన్ నంబరు వేసి ఇవ్వాలని ఈనెల 20 తేదీ వరకు ఇవ్వనున్నట్లు అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు.

సిపిఐ వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఈనెల 28, 30 తేదీలో రాజమహేంద్రవరంలో జరగనున్న సిపిఐ జిల్లాస్థాయి శాఖ కార్యదర్శి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు. శుక్రవారం ఉదయం సిపిఐ కార్యాలయంలో ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. మధు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పాలకులు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ ప్రజా సంఘాల శ్రేణులను చైతన్యం చేయడం కోసం పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం కోసం ఈ వర్క్ షాప్ ను జరుపుతున్నామని మధు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కొండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

కార్టూ'నిజం'



పలు చోట్ల వ్యవసాయ సలహా మండలి సమావేశాలు

గోపాలపురంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. వివరాలు ఇవి..

గోపాలపురం సార్వా సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు సరైన సమయంలో సలహాలు సూచనలు సక్రమంగా ఇవ్వాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉండవల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నెలవారి మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని ఎంపిడిఒ ఆర్. శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు రైతులకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్నటువంటి ప్రతి ఒక్క పథకం ప్రతి ఒక్క రైతుకు చేరేలాగా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను విత్తనాలను సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని సచివాలయంలో ఉన్నటువంటి ఇతర సిబ్బందితో కలిసి గ్రామాల్లో రైతులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి బి. రాజారావు మాట్లాడుతూ ఈ సీజన్ నుండి వారం వారం ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉన్నటువంటి రైతులకు పంటల సాగు ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నట్లు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా తెలిపారు కార్యక్రమంలో పీతల ప్రసాద్, వ్యవసాయ ఉద్యానవన సిబ్బంది మరియు వ్యవసాయ యంత్ర సేవ పథకం కన్వీనర్ కోకన్వీనర్లు హాజరయ్యారు.

కడియం మండల వ్యవసాయ శాఖ కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈలి గోపాలం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి కే.ద్వారకాదేవి అధ్యక్షతన వ్యవసాయ సలహా కమిటీ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్, సభ్యులు ప్రభుత్వం రైతులకు కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా అందిస్తున్న యంత్ర పరికరాలను ఆ గ్రామం లేదా మండలంలో ఉన్న రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఖరీఫ్‌కు సంబంధించి వరి పండించే రైతులకు కావాల్సిన ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉండే విదంగా చూస్తామని అన్నారు. రైతులు అందరు కూడా వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి డి.సుధీర్ కుమార్, గ్రామ వ్యవసాయ , ఉద్యాన శాఖ సహాయ కులు పాల్గొన్నారు.

గోకవరం మండల కేంద్రమైన గోకవరం మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ శాఖ ఎడి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహిఒచారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి, హబ్ మేనేజర్ రామ తులసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రామ తులసి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ యాంత్రిక పరికరాలు ట్రాక్టర్ రోటో మేటర్ వరి కోత మిషన్ పవర్ టిల్లర్ అద్దెకు ఇవ్వబడతాయని రైతులు అద్దెకు కావలసిన వారు రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు కార్యక్రమంలో ఎంపీడీవో కె పద్మజ్యోతి రైతులు వ్యవసాయ సలహా మండల సభ్యులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో అందుబాటులోకి ప్రత్యేక వైద్యసేవలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండల కేంద్రం ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ప్రతి నెలా 3వ శుక్రవారం ప్రసూతి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ మదుల, ఊపిరితిత్తుల స్పెషలిస్ట్ డాక్టర్ మేరీ వసంత అందుబాటులో ఉంటారని, ఎముకుల డాక్టర్ జితేంద్ర శ్రీ ఫణి తేజ, ప్రతి శనివారం సేవలందించనున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు పైన తెల్పిన స్పెషలిస్ట్ వైద్యుల సేవలను వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి -కొవ్వూరు

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరంలో దహించు అగ్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు ప్రజా సేవా కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం కాటవరంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో పేదల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్, ఉచిత డ్రైవింగ్ స్కూల్ లను ఆమె ప్రారంభించారు. అనంతరం ద అమెరికన్ యూనివర్సిటీ యూఎస్ఏ వారిచే పొందిన 'హ్యూమన్ ఎక్స్ లెన్స్ గోల్డెన్ అవార్డు'ను, సర్టిఫికేట్‌ను హోంమంత్రి తానేటి వనితకు అందజేసి ఘనంగా సన్మానించారు. పేదలకు అండగా నిలబడాలని, వారికి సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు థామస్ కు అభినందనలు తెలిపారు.

డిఇఒ కార్యాలయం వద్ద మున్సిపల్ స్కూల్స్ ఆయాల ధర్నా

108 వాహనం కోసం ఫోన్ చేస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాసనాయుడు

ఘనంగా ఎంపిపి పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-తాళ్లపూడి


కేక్ కట్ చేస్తున్న ఎంపిపి

తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు పుట్టినరోజు వేడుక ఎంపిపి ఛాంబర్లో శుక్రవారం ఘనంగా జరిగింది. తాళ్ళపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరింటెండెంట్ రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది ఉపాధి ఇన్చార్జి ఎపిఒ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఎంపిపిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

తాళ్లపూడి ఎంపిడిఒగా వెంకటరమణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి ఎంపిడిఒగా టిబి.వెంకటరమణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వెంకటరమణ ఉప్పాడ కొత్తపల్లి మండలం ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై తాళ్లపూడి ఎంపిడిఒగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యాలయ సిబ్బంది వెంకటరమణకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.ఇంత తాళ్లపూడి ఎంపిడడిఒగా పనిచేసిన ఎం.రాజశేఖర్ నల్లజర్ల మండలం ఎంపిడిగా బదిలీపై వెళ్లారు.

ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

మున్సిపల్ స్కూల్ ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాజమండ్రి మున్సిపల్ స్కూల్స్ కంటింజెంట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోటగుమ్మం వద్ద గల డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, యూనియన్ అధ్యక్షులు ఝాన్సీ మాట్లాడుతూ 30 ఏళ్ల పైబడి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలలో ఆయాలుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పేరుకి పార్ట్ టైం కంటిజెంట్ వర్కర్ అయినా ఫుల్ టైం వర్కర్ పని చేయిస్తున్నారని అన్నారు.2016 కి ముందు రూ.1600 వేతనం ఇచ్చే వారని, 2016 నుంచి రూ.4000 వేతనం ఇస్తున్నారన్నారు. తమను ఫుల్ టైం ఉద్యోగులు గా గుర్తించి కనీస రూ.12000 వేతనం ఇవ్వాలని కోరారు. మున్సిపల్ పాఠశాలలను డిఇఒకి బదిలీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇక నుంచి స్కూల్ ఆయలకు జీతభత్యాలు డిఇ ద్వారా చెల్లిస్తారని ముసిపల్ అధికారులు చెబుతున్నారని, డిఇని అడిగితే మాకు ఎలాంటి ఆదేశాలు పైనుండి రాలేదని చెబుతున్నారని ప్రస్తుతం మా ఉద్యోగాలు గాల్లో ఉన్నాయని, కొంతమని హెచ్‌ఎం లు మిమ్మల్ని తీసేశారని, ఇక మీరు రావద్దు అని చెబుతున్నారని అన్నారు. ఏప్రిల్, మే నెల జీతం బిల్లులు సైతం తీసుకోలేదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పూర్తిటైమ్ ఉద్యోగులుగా మార్చుచేయాలనీ రూ.12 వేల జీతం ఇవ్వాలని కోరారు. జిల్లా అధికారులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏప్రిల్, మే నెల వేతనాలు ఇవ్వాలని, వేతనాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శాంతి, మంగతాయారు, వి.లక్ష్మి, వి. రమణ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

నిడదవోలు : చర్చి పేట లో ప్రజల కోరికపై 2009లో నిర్మించిన "మిని సిటిజన్ రిసోర్స్ సెంటర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన సచివాలయాన్ని ఖాళీచేసి పెద్దలకు అప్ప చెప్పాలని కెవిపిఎస్ నాయకులు అన్నారు. మార్కెట్ లో ఉన్న సచివాలయం భవనం పై అంతస్తు వేసి అక్కడకు మార్చాలని వారు డిమాండ్ చేస్తూ అడ్మిన్ కి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు.

క్షతగ్రాతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు ఓవర్ బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు ు వైద్యులను ఆదేశించారు. శుక్రవారం నిడదవోలు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం నుంచి ఉండ్రాజవరం మండలంలో ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించడానికి ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు బయలుదేరారు. మార్గ మధ్యలో నిడదవోలు ఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గమనించి ఆయన వెంటనే కారు దిగి .దగ్గరుండి క్షతగాత్రులను 108 వాహనంలో నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. ప్రభుత్వ వైద్యులతో ఆయన స్వయంగా మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.. స్థానిక పోలీసులతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేయించారు..

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

ఉండ్రాజవరం ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస నాయుడు అన్నారు. మండలంలోని వెలగదుర్రు గ్రామంలో శుక్రవారం ఆయన పలు నూతన భవనాలను ప్రారంభించారు. సుమారు రూ.80 లక్షలతో ర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్లను ఆయన ప్రారంభించారు. దీంతోపాటు జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్‌పిటిసి సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి శరత్, గ్రామ ఉప సర్పంచ్ సాగి రామకష్ణంరాజు, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రారంభోత్సవాలు

పెరవలి మండలంలో శనివారం పలు ప్రారంభత్సవ కార్యక్రమాల్లో ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు పాల్గొంటారని ఎంపిపి కె. సీతారాం ప్రసాద్, ఎంపిడిఒ డి.దామోదర్రావు తెలిపారు కార్యక్రమానికి అధికారులు నాయకులు విధిగా హాజరు కావాలన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మునికూడలిలో ఉపాధి హామీ పథకం పనులను రాజమహేంద్రవరం డివిజన్ (డ్వామా) ఏపిడీ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఈ తనిఖీలో భగంగా ఫారం పాండ్, పంటకాలువల పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి సిబ్బందికి, మేట్లకి, కూలీలకు ఉపాధి చట్టం గురించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కూలీ దినసరి వేతనం రూ.272 వచ్చేలా కొలతలు ప్రకారం పని చెయ్యాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టు పనులు భూగర్భ జలాలు అభివద్ధి చెందేలా ఉండాలని అన్నారు. రైతులు పంటలు పండించేలా ఫారంపాండ్లు, పంటకాలువలు ఉపయోగ పడుతున్నాయి. కూలీలకు జీవనోపాధి కలుగుతుంది. కాబట్టి పనులు నాణ్యతగా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసరావు, జెఇ అంజనీకుమార్, సిఐటియు అనుబంధ నాయకుడు జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడు కోడెల్లి ప్రకాష్, మేట్లు, కూలీలు తదితరులు ఉన్నారు.

తాళ్లపూడిలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడిలో నిర్వహిస్తున్న వాసవి మాత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఆర్యవైశ్య సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ వాసవి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఆలయం వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు సాగింది.

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం సీజ్

ప్రజాశక్తి - మామిడికుదురు, రాజమహేంద్రవరం

మామిడికుదురులో గోకవరపు శ్రీనివాసరావు ఇంట్లో 700 కేజీలు బియ్యం శుక్రవారం అధికారులు సీజ్ చేశారు. 17 సంచుల్లో ఉన్న బియ్యాన్ని సీజ్ చేశామని విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.కుమార్ తెలిపారు. వీటి విలువ రూ.28 వేలు ఉంటుందన్నారు. వీరిపై నమోదు చేశామన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని కాతేరు గ్రామంలో గామన్ బ్రిడ్జ్ సమీపంలో ఒక వాహనంలో పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు వాహనాన్ని సీజ్ చేశారు. వాహనంలో సుమారు 27.50 కింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనం యజమాని ఏలూరు జిల్లా చెందిన కిషోర్ రాజు బాబులు, డ్రైవర్ దాసరి సుబ్బారావు ఈ బియ్యాన్ని కుక్కునూరు నుండి కాకినాడ జిల్లాలోని పెద్దాపురానికి సరైన బిల్లులు లేకుండా రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.కుమార్ మాట్లాడుతూ ఎవరైనా పిడిఎస్ బియ్యం రవాణా, అమ్మడం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్, తహశీల్దార్ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవకుమార్ పాల్గొన్నారు.

నిబంధనలకు పాతర..

- ప్రైవేటు కళాశాలల్లో అరకొర సౌకర్యాలే
- న్యాక్ గుర్తింపు తప్పనిసరి అని ఆదేశాలు
- యజమాన్యాల్లో ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పలు ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు సమస్యల నడుమ చదువులు సాగిస్తున్నారు. అటు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో సైతం నిబంధనలను పక్కన పెడుతున్నారు. అరకొర సదుపాయాలు నడుమ విద్యార్థులు నలిగిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యలో నాణ్యత పెంచి నైపుణ్యమైన మానవ వనరుల అభివృద్ధి చేయాలని విశ్వవిద్యాలయ నిధుల మంజూరు సంస్థ (యుజిసి) లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా దేశంలో ఉన్నత విద్య అందిస్తున్న విద్యాసంస్థలన్నీ తప్పనిసరిగా జాతీయ మదింపు, గుర్తింపు సంస్థ (న్యాక్) గుర్తింపు పొందాలని యుజిసి, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) మార్గదర్శకాలు జారీ చేశాయి. రానున్న కాలంలో డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు తప్పనిసరిగా ఈ గుర్తింపు పొందాలని లేకుంటే ఆయా కళాశాలల గుర్తింపు రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో యాజమాన్యాల్లో ఆందోళన మొదలైంది.

అసౌకర్యాల చెరలో కళాశాలలు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 410 డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. వీటిలో కేవలం 42 మాత్రమే న్యాక్ గుర్తింపు పొందాయి. మిగిలిన కళాశాలలు అసౌకర్యాల చెరలో కొట్టుమిట్టాడుతుండగా గుర్తింపుకు దూరంగా ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సైతం మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. సెట్, నెట్ లలో క్వాలిఫై అయిన అధ్యాపకులను మాత్రమే నియమించాలి. కానీ పలు కళాశాలల్లో గెస్ట్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో బోధిస్తున్నారు. 80 శాతం రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సరైన ల్యాబ్‌లు, లైబ్రరీలు అందుబాటులో లేవు. మరుగుదొడ్ల కొరత వేధిస్తోంది. ప్రభుత్వం నుంచి నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి, రెండు, మూడేళ్లలో అన్ని గ్రూపుల్లో 3,500 మంది చదువుకుంటున్నారు. ఇక్కడ సరిపడా తరగతి గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకులు లేరు. మరుగుదొడ్లు, ల్యాబ్, లైబ్రరీ, త్రాగునీరు సమస్యలున్నాయి. కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని వంటి ప్రాంతాల్లో పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సైతం ఇరుకు గదుల్లోనే బోధన సాగిస్తున్నారు. నిష్ణాతులైన అధ్యాపకులు ఎక్కడా లేరు. ల్యాబ్ సౌకర్యం లేకుండానే విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు హాజరవుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా ఆయా యాజమాన్యాలు సౌకర్యాలు పట్ల కనీస శ్రద్ధ చూపలేకపోతున్నాయి. కాకినాడ జిల్లాలో 15 వరకు ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా సగం కాలేజీలకు న్యాక్ గుర్తింపు లేదు. ఎఐసిటిఇ నిబంధన ప్రకారం అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు మాత్రమే బోధన సాగించాలి. పిహెచ్‌డి చేసిన ప్రిన్సిపల్ ఉండాలి. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఫీజులు వసూలు చేయాలి. చాలా కళాశాలల్లో క్వాలిఫై అధ్యాపకులు లేరు. కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు. భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు.

న్యాక్ గుర్తిస్తుంది ఇలా..

న్యాక్ ఉన్నత విద్యాసంస్థలను మదింపు చేసి తగిన గుర్తింపు జారీ చేస్తుంది. పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను, బోధన, అభ్యసన, మూల్యాంకన పద్ధతులు, పరిశోధన, వినూత్న ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమం, పరిపాలన, నాయకత్వం, యాజమాన్య పద్ధతులను పరిగణలోకి తీసుకుంటారు. ఈ సంస్థ నియమించిన టీమ్ కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి 8 కేటగిరీల్లో ఏ ప్లస్‌ప్లస్, ఎప్లస్, బిప్లస్‌ప్లస్, ప్లస్, బిప్లస్, బి,సి,డి గ్రేడ్ కేటాయిస్తుంది.



వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎంఎల్ఎ అశోక్

వైద్య శిబిరంలో 535 మందికి సేవలు

ప్రజాశక్తి-యానాం

యానాం చిల్డ్రన్స్ ఆడిటోరయంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో ఒఎన్‌జిసి ద్వారా నాలుగవ విడత మెగా హెల్త్ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునిస్వామి మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో సుమారు 535 మందికి వైద్యపరీక్షలు, కంటి పరీక్షలు చేశారు. ఇందులో సుమారు 55 మందికి కంటి ఆపరేషన్ల నిమిత్తం రాజమహేంద్రవరం పరమహంస యోగానంద నేత్రాలయ ఫౌండేషన్‌కు పంపించారు. ఉచితంగా 246 మందికి కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. యానాంలో ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని స్థానికులు, ఆయ ప్రాంతాల ప్రజలు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను అభినందించారు. లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ, ఉత్థాన్ సేవా సమితి సభ్యులు శిబిరంలో సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి అధికారి సదా అన్వర్, ఆసుపత్రి ఏడి పలాస్ కుమార్ సెంధ్యాల్ ప్రజాపనులశాఖ ఇఇ వీర సెల్వం, విద్యుత్ శాఖ ఎఇ కష్ణారావు, సి.ఐ.షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

మలేరియాను అరికట్టేందుకు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ప్రతి ఒక్కరూ మలేయా అరికట్టేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని, జున్ నెల మొత్తం మలేరియా నివారణ మాసొత్సవం గా నిర్వహిస్తామని తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ జి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఉండ్రాజవరం పిహెచ్‌సి, గ్రామ సచివాలయం పరిధిలోని ఏరియాలో ఫ్రైడే డ్రైడే, వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాక్టివిటీస్ ను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియాను వ్యాప్తిచేసే ఎనాఫిలస్ దోమ కూడా నిలకడగా ఉన్న నీటిపై గుడ్లు పెడుతుందని, ఇవి 8 నుంచి 10 రోజులలో దోమలు గా మారతాయని, ఇవి రాత్రిపూట కుడతాయన్నారు. ప్లాస్మోడియం పరాన్నజీవి తో సంక్రమణం చెందిన ఈ ఎనాఫీలస్ ఫిమేల్ దోమలు కుట్టడం వలన మలేరియా వస్తుందన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గా పాటించాలని. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటరాజు, గ్రామ ఆరోగ్య కార్యదర్శి మేరీ రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చొల్లంగిలో ముగిసిన ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చొల్లంగి గ్రామ పరిధిలో నిర్వహించిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. చివర రోజు కార్యక్రమానికి కమిషనర్ రమేష్ అధ్యక్షత వహించగా, ఎంపీ వంగా గీత, సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మేయర్ సుంకర శివప్రసాన్న, కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి ముఖ్య అతిథులుగా పాల్గొని మిగిలిన లబ్ధిదారులకు పట్టాలని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా సుమారు 5000 మందికి పైగా లబ్ధిదారులకు చొల్లంగి గ్రామ పరిధిలో ఇళ్ల నిర్మాణం చేపట్టుకునేలా వారికి స్థలాలు కేటాయించి అప్పగించామన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు హరిదాసు, డిఎంహెచ్ఒ డాక్టర్ పథ్వీచరణ్ తదితరులు పాల్గొన్నారు.


పంపిణీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

11న దొమ్మేటి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 11వ తేదీన తాళ్ళరేవు హైస్కూల్లో తాళ్లరేవు మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ జరగనున్న రీత్యా ఈ సభను విజయవంతం చేయాలని వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా తాళ్లరేవు ఎంపిపి కార్యాలయంలో దొమ్మేటి అభిమాన సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహణ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద్ కుమార్, గంగాధర్ మాట్లాడారు. మండలంలోని 17 పంచాయతీల్లో ప్రజలు దొమ్మేటి సంస్మరణ సభను విజయవంతం చేయడానికి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం హైస్కూల్ గ్రౌండ్లో సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. హైస్కూల్ హెచ్.ఎం.ఆశాలతతో మాట్లాడారు. సభ విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కాశి లక్ష్మణస్వామి, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, మల్లవరం ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, అత్తిలి బాబూరావు, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న, బొంతు మోహన్, భూసారపు పద్మారావు, టేకుమూడి త్రిమూర్తులు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

వ్యర్థాలతో చేపలు పెంచితే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - కిర్లంపూడి (జగ్గంపేట రూరల్)

కోడి వ్యర్థాలతో చేపలు పెంచితే చర్యలు తప్పవని మత్స్యశాఖ కాకినాడ అధికారి పి.వి సత్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామ చేపల చెరువులను మత్స్య శాఖ అధికారులు పరిశీలించారు. చేపల పెంపకానికి కోడి వ్యర్థాలను వేస్తున్నారని గుర్తించి ఆ చేపల చెరువుల యజమానులకు నోటీసులు ఇచ్చారు. చట్టవిరుద్ధంగా చేపలు పెంచితే లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

'బంగారు కొండ'కు దాతల ఔదార్యం

కడియం : కలెక్టర్ మాధవీలత చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన బంగారు కొండ పథకానికి దాతల ద్వారా మంచి స్పందన కనబడుతోంది. పోషకాహార లోపంతో బాధ పడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు వైద్యులు సూచన మేరకు మంచి మందులివ్వడమే కాకుండా పోషకాహారం అందించాల్సి వుంది. ఆయా గ్రామాల్లో గుర్తించిన ఇలాంటి పాప, బాబులకు మంచి పౌష్టికాహారం కోసం ఒక్కొక్కరికి రూ.మూడు వేలు ఆర్థిక సాయం దాతల సహకారంతో అందించేలా ఈ బంగారు కొండ పథకం రూపు దిద్దుకుంది. త్వరలో అమలు కానున్న ఈ పథకానికి దుళ్ల లో దాతల నుంచి మంచి స్పందన లభించింది. ఈ మేరకు ఒక్కో చిన్నారికి పౌష్టికాహార కిట్టు కోసం రూ.3000 చొప్పున దుళ్లలో ఐదుగురు దాతలు ముందుకొచ్చి అందించారు. గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, తోకల శ్రీనివాస్, వార్డు సభ్యుడు నామాల సుధాకర్, మాజీ ఎంపిటిసి సభ్యులు తాతపూడి పార్వతీ బాబీ, మదర్ థెరీసా సేవా సంస్థ సభ్యుడు చందన సత్తిబాబులు ఆర్థిక సాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

దేవాదాయ శాఖ కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

దేవదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ శుక్రవారం కాకినాడ ధర్మదాయశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయనకు డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం దేవదాసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఖచ్చితమైన నిబద్ధతతో కార్యాలయంలో అధికారు పని చేయాలని కమిషనర్ సూచించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఎం.విజయ రాజుతో కలిసి జిల్లాలో పనిచేస్తున్న 30 మంది ఇఒలతో సమీక్షించారు. జిల్లాలో ప్రభుత్వ శాఖ పరిధిలో ఉన్న ఆలయాల పనితీరు, సత్రాలు పని తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఇఒలంతా పని చేయాలని దేవాదాయ శాఖలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఇవోలకు సూచించారు. ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని 76 డ్వాక్రా గ్రూపులకు సంబంధించి మంజూరైన రూ 63,91,000 వైఎస్ఆర్ ఆసరా చెక్కులను వైయస్సార్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్వాక్రా సిసి తౌడు ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన ఈ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో 92 డ్వాక్రా గ్రూపులు ఉండగా 3వ విడత ఆసరా పథకం ద్వారా 76 గ్రూపులకు చెక్కులు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లా రామాంజనేయులు, బిక్కిన సాయిరాం, ఉండమట్ల గంగాధర్, డ్వాక్రా యానిమేటర్లు భవాని, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న రాఘవరావు

కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్న కోనో కార్పస్ మొక్కలను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఎఐఎండిఎస్ జాతీయ అధ్యక్షుడు కాపవరపు కుమార్ మున్సిపల్ కమిషనర్ జె.రామారావుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన నూతన కమిషనర్ రామారావును కలిసి మాట్లాడారు. సామర్లకోట పట్టణంలో ప్రజా హానికరంగా ఉన్న కొనో కార్పస్ మొక్కలను తొలగించి ప్రజారోగ్యాలను కాపాడాలని కోరారు. సామర్లకోట పట్టణం, భీమవరం కొత్తపేటకు వెళ్ళే మార్గంచ ఆవాల అప్పారావు బిల్డింగ్ పక్క నుంచి సిసి రోడ్ దారిలో ప్రజా హానికరంగా ఉన్న ఈ మొక్కలు తొలగించాలన్నారు. చీకటి ప్రాంతంగా ఉన్న ప్రాంతాన్ని వెలుతురుగా చేసి, ఆ రోడ్లపై ఎటువంటి వాహనాలు రోడ్ల మధ్యలో పెట్టకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరిస్థితుల వల్ల ఆ ప్రాంత ప్రజలు, మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రి సమయాల్లో రోడ్డుపై ప్రయాణించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధానంగా కోనో కార్పస్ మొక్కల వల్ల ప్రజలకు శ్వాసకోశ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇలా ప్రజారోగ్యాన్ని భంగం కలిగించే మొక్కలను తొలగించాలని ఆయన కోరారు. ఈ విషయంపై కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇబ్బందిని కలిగించే మొక్కలను తొలగించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

పట్టణంలో ఉన్న కోనో కార్పస్ మొక్కలు

ఇసుక మేటలతో అవస్థలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని బలుసుతిప్ప గ్రామంలో ఒఎన్జిసి చేపడుతున్న పనులతో. అమ్మవారి ఆలయాల్లో ఇసుక మేటలు దర్శన మిస్తున్నాయి. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం గోదావరి పాయల్లో పైపులైను వేస్తున్న సందర్భంగా ఇసుకను నిల్వ చేశారు, మత్స్యకారుల ఆరాధ్య దైవంగా భావించే కొత్తపేట దగ్గర వేంచేసి యున్న ధనమ్మ, కాసులమ్మ ఆలయాల్లో ఇసుక మేటలు దర్శన మివడంతో అమ్మవారి ఆలయంలో వారపు పూజలు, ప్రతి రోజు పూజలు చేసే వారికి చాల ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఒఎన్‌జిసి నిర్వాహకులు కలుగ జేసుకొని అమ్మవారి ఆలయంలో ఇసుక మేటలను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఆలయం వద్ద ఇసుక మేటలు

సీలింగ్ భూములకు పట్టాలి ఇవ్వాలని వినతి

గోకవరం : సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు సీలింగ్ భూములకు సంబంధించి పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్‌కు ఎపి రైతుకూలి సంఘం నాయకులు విన్నవించారు. మండలంలోని కామరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో శివరాం పట్నం గ్రామంలో 36 ఎకరాలు సీలింగ్ భూమిని 70 మంది నిరుపేద కుటుంబాలు గత 20 ఏళ్లగా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఈ భూములకు పట్టాలు ఇవ్వాలని శుక్రవారం ఎపి రైతుకూలి సంఘం ప్రధానకార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన చేస్తూ స్థానిక తహశీల్దార్ ఎ.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ సీలింగ్ భూమిని రైతు కూలి సంఘం ద్వారా పోరాటాలు చేసి సాధించుకున్నామని తెలిపారు ఈ భూమిపై కన్నేసి పట్టాలు తయారుచేసి అక్రమించుకోవాలని చూస్తున్నారని తెలిపారు.

షాదిఖానా నిర్మాణంపై సెల్ఫీ ఛాలెంజ్

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో రైతు బజార్ చెంతనే ఉన్న ముస్లిం సాధిఖానా పూర్తయ్యేది ఎప్పటికని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక రైతు బజార్ వద్ద నిర్మించిన షాదీఖానా వద్ద ఆయన పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబుతో కలిసి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.కోటితో షాదీఖానా నిర్మించామని, అయితే నిధులు సరిపోకపోవడంతో పనులు పూర్తి కాలేదన్నారు. మరో రూ.27 లక్షలమున్సిపల్ నిధులతో పనులు పూర్తి చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపినప్పటికీ ప్రభుత్వం మారిపోవడం కౌన్సిల్ సమయం ముగియడంతో పనులను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రభుత్వం అనేకమార్లు ఈ నిర్మాణం పూర్తి చేస్తానని చెబుతున్న నాలుగు సంవత్సరాల నుంచి ఈ నిర్మాణాన్ని గాలికి వదిలేసారన్నారు.

ముస్లిం షాదీఖానా వద్ద వేగుళ్ల సెల్ఫీ ఛాలెంజ్

మహారాజశ్రీ 7వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: పెద్దాపురం
జి.ఓ.పి.నెం. 32/2023
(మైనర్ అయిన మద్దుకూరి సుదీక్ష, వయస్సు 16 సం॥లు కొరకు)
బిట్వీన్:
మద్దుకూరి వేదాస్ కృష్ణ, తండ్రి: అప్పన్న దొర, హిందువు, వయస్సు 47, డో.నెం.6-15, మెయిన్‌రోడ్, సీతంపేట, తూ॥గో॥జిల్లా. **...పిటీషనరు**
అండ్
నిల్ **...రెస్పాండెంటు**
పై నెంబరు గార్డియన్ ఓ.పి. గ్రంధమునందు మైనరు అయిన మద్దుకూరి సుదీక్షకు పిటీషనరు అయిన మద్దుకూరి వేదాస్ కృష్ణ గారిని గార్డియన్‌గా నియమించమని శ్రీ కోర్టు వారిని అనుమతులు కోరుచూ దాఖలు చేసిన గ్రంధముపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది.14-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క అభ్యంతరములు తెలుపవలెనని ఈ జనరల్ పబ్లికేషన్ ద్వారా యావన్మందికీ తెలియజేయడమైనది.**
బల్లా నరసింహప్రసాద్
బల్లా వారి వీధి, ఇన్నీస్‌పేట, రాజమండ్రి.
సెల్: 98663 49164
తాండ్రోతు నూకరాజు
రాజమండ్రి, అడ్వకేట్, పెద్దాపురం.
29-5-23. సెల్: 98484 28172

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 60/2020
Between:
Samudrala Venkateswara Rao, S/o. Ramayya, Hindu, aged 72 years, Business, R/o. D.No. 5-50, Main Road, Near Cheruvugattu, Ramalayam, Rajanagaram, E.G.Dist., Andhra Pradesh ***...Plaintiff***
AND
Krovvidi Khader Valli Saheb, S/o. Meera Mohiddin Basha, Teacher, aged 59 years, R.C.M. Aided High School, Alcot Gardens, Rajahmundry, East Godavari Dist., ***...Defendant***
పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 26-6-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.వి.కె.రమేష్
రాజమండ్రి **డి.వాణి రమేష్**
10-6-23 అడ్వకేట్స్, రాజమండ్రి

గ్రామపంచాయతీ కార్యాలయము, పాశర్లపూడిలంక
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆ.క. నెం.8/2023 **టెండరు ప్రకటన** తేది.08-06-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, పాశర్లపూడిలంక గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈక్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 14-06-2023 తేది బుధవారం మధ్యాహ్నం 2.00 గం॥లు వరకు స్వీకరించబడి అదేరోజు 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు ధరావత్తులకు, ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపోక్లోరైడ్ వగయిరా	1-4-2023 నుండి 31-3-2024	200/-
2.	వీధి లైట్లు విడిభాగములు	1-4-2023 నుండి 31-3-2024	100/-
3.	C.P.W.S. విడిభాగములు	1-4-2023 నుండి 31-3-2024	100/-
4.	స్టేషనరీ సామాన్లు, & ఫారములు	1-4-2023 నుండి 31-3-2024	100/-

షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.
శ్రీ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు సం/- **డి.సురేష్**
సర్పంచ్, గ్రామపంచాయతీ, పాశర్లపూడిలంక — పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, పాశర్లపూడిలంక

గ్రామపంచాయతీ కార్యాలయము, పెదపట్నంలంక
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆ.క. నెం.8/2023 **టెండరు ప్రకటన** తేది.08-06-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, పెదపట్నంలంక గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈక్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 14-06-2023 తేది బుధవారం మధ్యాహ్నం 2.00 గం॥లు వరకు స్వీకరించబడి అదేరోజు 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు ధరావత్తులకు, ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపోక్లోరైడ్ వగయిరా	1-4-2023 నుండి 31-3-2024	200/-
2.	వీధి లైట్లు విడిభాగములు	1-4-2023 నుండి 31-3-2024	100/-
3.	C.P.W.S. విడిభాగములు	1-4-2023 నుండి 31-3-2024	100/-
4.	స్టేషనరీ సామాన్లు, & ఫారములు	1-4-2023 నుండి 31-3-2024	100/-

షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.
శ్రీ సుందరనీడి రాజేష్‌కుమార్ సం/- **డి.సురేష్**
సర్పంచ్, గ్రామపంచాయతీ, పెదపట్నంలంక — పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, పెదపట్నంలంక

పాస్‌పోర్టు పడిపోయినది
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, చెల్లూరు గ్రామానికి చెందిన ఉప్పుటూరి తనూజ్, S/o. రవికుమార్ కు చెందిన పాస్‌పోర్టు 05-06-2023వ తేదీన ఇంటి నుంచి జిరాక్స్ తీయించుకొనుటకు వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్ **Z6597263.** దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.
ఉప్పుటూరి తనూజ్
S/o. రవికుమార్, డోర్ నెం. 8-61
కచేరి స్ట్రీట్, చెల్లూరు
రాయవరం మండలం - 533261
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9160499666

వారధి అప్రోచ్ పనులు పూర్తి చేయరూ..

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి ఉచ్చులవారి పేట నుంచి మండల కేంద్రమైన మామిడికుదురు వెళ్లే ప్రధాన రహదారితో పాటు రేవులో శిథిల కల్వర్టు తొలగించి వంతెన నిర్మించారు. వంతెన అప్రోచ్ నుంచి కరకట్ట వరకు సుమారు 200 మీటర్ల సిసి రోడ్డు నిర్మించాల్సి ఉంది. గత ఏడాది వరదలలో జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతం సందర్శించినప్పుడు ప్రజల అవస్థలు చూసి శిథిల కల్వర్టు స్థానంలో వంతెన అవసరమని గుర్తించారు. కలెక్టర్ స్పందించి హైవే అథారిటీ వారిచే పనులు చేపట్టాలని ఆదేశించడంతో మూడు నెలలు క్రితం కల్వర్టు తొలగించి వారధి పనులు చేపట్టారు. ఈ నెలలోనే వరదల సీజన్ ప్రారంభం కానుండటంతో అప్రోచ్ పనులు ప్రారంభించక పోతే వరదలలో అవస్థలు తప్పవని ఈ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు లంక గ్రామాలకు మండల కేంద్రానికి దగ్గర మార్గమైన ఈ రహదారిలో వారధి అప్రోచ్ పనులు సకాలంలో పూర్తి చేసేలా కలెక్టర్ దృష్టి సారించాలని ఈ ప్రాంతవాసులు విన్నవిస్తున్నారు.

అప్పనపల్లి వారధి అప్రోచ్ రోడ్డు